వింత షరతు

గోపీ ఎంతో జాగ్రత్తగా అడుగు మీద అడుగు వేసుకుంటూ మేడమీద గదిలో పెట్టె దగ్గిర పోయికూర్చున్నాడు. పెట్టె తెరిచే ముందు ఒకసారి వెనకకు తిరిగి చూశాడు. ఎవరూ లేరు. ఒకమూల గుడ్డిదీపం వెలుగుతోంది.

జేబులోని మేకు తీసి పెట్టె తాళం తీశాడు. మూత తెరిచి మళ్ళీ ఒకసారి ముందు వెనకా చూసి పర్సు ఎత్తడం మంచిదని వెనక్కు తిరిగాడు. గుండె జల్లుమంది. పెట్టె మూసేశాడు.

"ఏం చేస్తున్నావు గోపీ?" అని అడిగాడు శంకర్.

"నాకు రూపాయి కావాలి. తీసుకుంటున్నా" అన్నాడు గోపి.

"తీసుకోడానికి సమయం సందర్భం. లేదా" అన్నాడు శంకర్.

"శంకర్! యిది మా నాన్న డబ్బు. నాయిష్టంవచ్చినప్పుడు తీసుకుంటా" అన్నాడు గోపి.

"అయితే అందుకు దొంగలాగా భయపడుతూ మెట్లెక్కి వచ్చావెందుకు?" అని ప్రశ్నించాడు శంకర్.

"అదంతా నీ కనవసరం. మానాన్నతో చెప్పినా నాకు భయంలేదు." అన్నాడు గోపి; అన్నిటికి తెగించిన వాడిలా.

"అయితే చెప్పమంటావా గోపీ" అని అడిగాడు శంకర్.

"మా నాన్నతోనా?" దిగులుగా అడిగాడు గోపి.

"కాదు, నీకు బుద్ధిచెప్పమంటావా?" అన్నాడు శంకర్.

"చెప్పు చూద్దాం ఎలా చెబుతావో" అన్నాడు గోపి నవ్వుతూ.?

"నీ కెంతకావాలో తీసుకో" అన్నాడు శంకర్.

"ఇవాళ్టికి రూపాయి చాలు" అన్నాడు గోపి.

గోటూరి భవానీశంకర్

"అయితే ఒకషరతు, రేపు బడికి పోకుండా నాతోనే వుండాలి. దీనికి ఒప్పుకుంటే రూపాయితీసుకో. లేదా నేనే యిప్పుడే మీ నాన్నగారికి సంగతి చెప్పేస్తా" అన్నాడు శంకర్.

గోపి సంతోషంగా "అంతేకద శంకర్! రక్షించావ్. నీతోనే సాయంకాలం వరకు వుంటాను సరేనా?" అన్నాడు గోపి.

"మరొక మాట గోపీ! ఎవరు ఎంత అడిగినాగాని నేను నిన్ను చెప్పమన్నంతవరకు నిజం చెప్పకూడదు." అన్నాడు శంకర్.

"అంతేనా. పిచ్చి షరతులు వుంచావు" అని గోపి రూపాయితీసి జేబులో వేసుకున్నాడు.

అంతటితో అప్పటికి వారిసంభాషణ ముగిసింది.

తెల్లవారింది. "మార్కెట్టుకు ఎవరుపోతారు?" అని అడిగారు సుధాకరరావు. ఎప్పుడూ శంకర్ "నేను వెళతానండి" అనేవాడు. కానీ ఆవేళ "ఈరోజు గోపీకి వొంట్లో బాగుండలేదండి. అంచేత నేను యిక్కడే వుంటాను. వేణును వెళ్లిరమ్మనండి" అన్నాడు.

"అన్నదమ్ములిద్దరిదీ పోటీ బ్రతుకులు కదరా? వాడికి వొంట్లో బాగాలేదని పడుకుంటే వీడు బాగున్నాగాని పడుకుంటాడు" అని అనటంతోనే "అవున్లేనాన్నా! వాడికి జబ్బుచేస్తే నమ్ముతారు. నాకేదయినా వస్తే వట్టిదే అంటారు" అని ముక్కుతో వేణు గొణిగాడు.

"సరి సరి గొంతెత్తబోకు. వినడాని కిక్కడ ఎవరూ సిద్ధంగా లేరు. ఇప్పుడు మార్కెట్టుకు వెడతావా లేదా? అని అడిగాడు సుధాకరరావు.

"వెడతా. చివరికి నేను చెయ్యాల్సిందే" అని సంచితీసుకుని, నిలిచాడు వేణు.

"పో. ఏం నిలిచిపోయావు. రోజులాగా అణా దక్షిణ పెట్టడానికి చిల్లరలేదు. రేపు రెండురోజులది

రో బట్టుకుందువుగాని వెళ్లు" అన్నారు సుధాకరరావు.

"అసలుకు డబ్బివ్వకుండా, నేనెలా మార్కెట్టుకుపోయేదినాన్నా, నాకేం దక్షిణవర్గ్గం లెండి. రేపునుండి అన్నయ్యానే వెళ్లమనండి" అన్నాడు వేణు ఏడుస్తూ.

"నీకు ముక్కుమీదే వుంటుందిరా ఏడుపు" అని డబ్బు తేవటానికి లోపలికి వెళ్లాడు సుధాకరరావు.

వేణు చొక్కాతో కన్నీళ్లు తుడుచుకుంటూ తుడుచుకుంటూ శంకర్, గోపీలు తనేడుస్తున్నందుకు నవ్వుతున్నారేమో అని చూచాడు. వాళ్లు నవ్వినట్టయితే సంపీ అక్కడపారేసి నాన్నగారిచేత వాళ్ళిద్దరికీ చీవాట్లు పెట్టిద్దామనుకున్నాడు. కానీ వాళ్లు నవ్వితేగా. ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటూ కూర్చున్నారు.

అంతలో రౌద్రంగా సుధాకరరావు వేణు ముందు ప్రత్యక్షమయ్యారు. వేణు స్తంభించిపోయి నిలుచున్నాడు.

"కమలా! కమలా!" అని గర్జించాడు సుధాకరరావు. కమలమ్మ ఆ కేకలకు సుడిగాలిలావచ్చి సుధాకరరావుముందు నిలిచింది.

"నిన్న సాయంకాలం నాపర్సులో ఒక పది రూపాయిల నోటు ఒక రూపాయి వుంచాను. ఇప్పుడు చూస్తే లేదు. ఏ యక్షిణి మాయం చేసింది" అని చాలా కోపంగా అడిగారు ఆయన.

"అదేమో నాకేం తెలియదండీ. మీరు పొరబాటుబడ్డారేమో మళ్ళీ చూడండి" అన్నది కమలమ్మ.

"పొరపాటు నేను పడతానా. బాంకిలోఅయినా పడతాగాని. నేను లెక్కలమాష్టర్ని. తెలుసా" అన్నాడు

"నేను తీయలేదండి" అన్నాడు వేణు.

"నేను ఎవరెవరు తీయలేదని జాబితా రాసుకోడంలేదు. అంత ఓపికకూడా నాకులేదు. తీసుకున్నవాళ్లు ఆరూపా యక్కడ పెట్టిపొండి" అన్నాడు సుధాకరరావు.

"మనవాళ్లు ఎవరూ తీసివుండరండి" అంది కమలమ్మ.

"మనయింట్లో మనవాళ్లుగాక పరాయివాళ్లు ఎవరున్నారూ?" అని సూటిగా అడిగాడు సుధాకరరావు.

"అట్లా అడిగితే ఎలాఅండి?" అంది కమలమ్మ.

"చెప్పాలి మరి. పరాయివాళ్లెవరు? వాళ్లెట్లా తీసివుంటారు?" అని ఆపి అంతలో ఎదురుగావున్న వేణునుచూసి "ఇదిగో యీ పది రూపాయలనోటు తీసుకుపోయి కూరగాయలుతీసుకుని చిల్లర జాగ్రత్తగా పట్టుకురా! ఏం?" అని నోటు వేణుచేత పెట్టాడు.

వేణు మాట్లాడకుండా నోటు తీసుకుని వీధిగేటు దాటి వెళ్లిపోయాడు. వేణు గడపదాటి వెళ్ళిపోయినతరువాత "ఎవరు తీసివుంటారంటావు కమలా" అన్నాడు సుధాకరరావు.

"ఎవరనిచెప్పనండి" అన్నదామె.

"ఇందాకా ఏదో అన్నావుగా" అన్నాడాయన.

"అదేనండి మనగోపి, వేణూలు తీసివుండరండి" అన్నది కమలమ్మ.

"అయితే నీకు పరాయివాళ్ళయిన నా చెల్లెలో, దానికొడుకు శంకరో నేనో..."

చైనీస్ కథలు - ఫెంగ్ స్వే ఫెంగ్ :

11. పిల్లి, ఖాళీకుండ

ఒక పిల్లి తినడానికేమన్నా దొరుకుతుందేమోనని ఆశతో అటక ఎక్కింది. మొదటిగా, మూతలేని కుండ ఒకటి కనిపించింది. తీరా చూస్తే అది ఖాళీకుండ "ఇందులో బహుశా ఏమీ ఉండదు. చూడడం అనవసరం," అనుకున్నది. ఇంకోమూల ఇంకో కుండ కనిపించింది. దానిమీద గట్టిమూత ఉన్నది పిల్లి దానికేసి చాలసేపు పరీక్షగా చూసింది. "అబ్బో, దీనినిండా ఏదో ఉంది. తినడానికి కావలిసినంత సరుకు!" అనుకుంది. చూసిన కొద్దీ, దానికి నోరూరి ఇక ఏమాత్రం ఆగలేక పోయింది. ధైర్యంచేసి మూత పడదోసింది. పాపం అదీ ఖాళీగానే ఉంది.

పొర్లిపొర్లి వచ్చే దుఃఖం ఆపుకుని పిల్లి ఇలా అంది: "ఈ కుండలన్నీ ఖాళీవే. కొందరి బుర్రలు ఖాళీగా ఉంటే, ఖాళీగా ఉన్నాయని నిజం చెప్పేస్తారు. మరి కొందరు అలా చెప్పరు. చాలా గంభీరంగా, నిజంగా తమ బుర్రల్లో ఏదో ఉందన్నట్టు మొహం పెడతారు. నాలాంటి అమాయకులు కామోసనుకుని నమ్ముతారు. తీరా చూస్తే వాళ్లవికూడా ఖాళీ బుర్రలేనని బయటబడుతుంది."

"అట్నే మీరు పరాయివాళ్ళని నేనన్నానాండి" అన్నది ఆమె.

"మరయితే నా చెల్లెలు దాని కొడుకు పరాయివాళ్ళని తేలిపోయింది. సరే ఒప్పుకుంటా. వాళ్ళెట్లా తీసివుంటారు? వేసిన బీగం వేసినట్లేవుందిగా" అన్నా డాయన.

"మారుబీగాలతో తీసి వుంటారండి" అంది గుడ్లు పెద్దవిజేసి.

"వారి కెందుకు రూపాయి? అన్నివసతులు మన యింటిలోనే వున్నవిగా" అని ప్రశ్నించాడు ఆయన.

"డబ్బు కక్కుర్తి ఎవరి కుండదండి?"

"అదేకమలా నా చెల్లెలుకూడా ఒకమాట అంది ఏమిటో తెలుసా?" అన్నాడు.

"ఏమన్నదండి?"

"మనవాళ్లు ఎవరూ తీసివుండరురా అన్నది. అయితే మనవాళ్లెవరు చెల్లమ్మా అన్నాను. నీవు నేను మన శంకర్ అని బదులు చెప్పిందామె." అని అన్నాడు.

కమలమ్మకి వొళ్లు జల్లుమంది. వెంటనే "అయితే మేము పరాయివాళ్ళమ్మాండి. మేము దొంగతనం చేశామాండి?" అంటూ ఏడ్వడానికి మొదలుపెట్టింది.

"ఏం ఎందుకు కాకూడదు? డబ్బు కక్కుర్తి ఎవరికైనా వుంటుంది. అసలు నీవే తీసివుండవచ్చు" అని సుధాకరరావు అనేసరికి కమలాదేవి నోరు తెఱవలేకపోయింది. భర్త తనను అనుమానిస్తాడని ఆమె కలలోకూడా అనుకోలేదు.

వెంటనే తలుపువెనుక ఈమాటలు వింటున్న గోపి "చూశావా శంకర్! నాన్న అమ్మనే దొంగ అనేశాడు" అన్నాడు చిన్నగ. శంకర్ గోపిని పైకి తీసుకవెళ్ళిపోయాడు.

సుధాకరరావు "ఏం కమలా! మాట్లాడకుండా నిలచిపోయావు?" అని ప్రశ్నించాడు.

"ఏముందండి నన్నే అనుమానిస్తే నేనేం అనగలను" అంది ఆమె.

"అనుమానించక ఏం చెయ్యమంటావు? ఎవరుతీశారు అని అడిగితే మనవాళ్లు అట్లాంటిపనులుచేసి వుండరండి అన్నావే! ఏం నమ్మకం. మనవాళ్ళనికూడా అడిగి చూడాలి కదా. పరాయివాళ్ళయినంత మాత్రాన వాళ్ళకు పరువు మరియాద వుండదనుకోకపోవడం చాలా పొరబాటు. నీవన్నమాటలే నా చెల్లెలో శంకరో వినివుంటే ఎంతగా బాధపడేవారో తెలుసా" అన్నాడు సుధాకరరావు.

"సరేనండి. ఏదో తెలియక అన్నాను. వేణు రాగానే కనుక్కుంటానండి" అంది ఆమె.

అది, యిది, మాట్లాడుతున్నంతలోనే వేణు మార్కెట్టునుండి వచ్చాడు. కమలమ్మ వేణు చేతిలోనిసంచిని తీసుకొని, "ఏరా! నీవేకదూ నాన్న పెట్టెలోనుండి రూపాయి దొంగిలించావు. నిజం చెప్పు" అని భయపెట్టి అడిగింది.

"లేదమ్మా. దేవుడిసాక్షిగా లేదమ్మ" అని వేణు బోరుమని ఏడ్చేశాడు.

ఆ ఏడుపు విని మేడమీద మాట్లాడుకుంటున్న శంకర్ గోపీలు దిగివచ్చారు. వస్తూవస్తూ "నాన్న అమ్మమీద అనుమానంతో ఏదయినా అని వుంటాను. నేడు పోయి నిజం చెప్పేస్తా" అన్నాడు గోపి."

"నాకేం మాటయిచ్చావు గోపీ? దానిప్రకారం నేను చెప్పమన్నంత వఱకు నీవు నిజం చెప్పకూడదన్నాడు" శంకర్.

హాల్లో అమ్మా నాన్నలముందు వేణు చొక్కాతో కళ్లనీళ్లు తుడుచుకుంటున్నదృశ్యంచూచి యిద్దరూ దూరంగా ఆగిపోయారు.

"ఇంకేం! నీ పెద్దకుమారుడు గోపాలకృష్ణుణ్ణి విచారించు" అన్నాడు భార్యతో సుధాకరరావు.

"అంతేగాని మీరు ఆ శంకర్‌ను ఒకమాటకూడా అడగరన్నమాట. నా పిల్లలంటే అంత లోకువలెండి" అని కమలమ్మ ఏడుస్తుంటే, "ఒరే శంకర్" అని సుధాకరరావు యిల్లు యెగిరిపోయేటట్టు అరిచాడు. శంకర్ భయంగా సుధాకరరావుముందు వచ్చి నిలిచాడు.

"నిజం చెప్పరా శంకర్! రూపాయి నీవేకదా తీసింది. నిజం చెప్పేంతవఱకు నీ కన్నంలేదు. ఈ స్థలంవదలి కదలడానికి వీలులేదు" అని చాలాకోపంగాఅన్నా డాయన.

"మామయ్యా! ప్రమాణంగా నేను తియలేదు మామయ్యా" అన్నాడు శంకర్.

"నిజంచెప్పు నేను కనుక్కున్నానంటే తోలుచీరేస్తాను." అన్నా డాయన.

"నిజం చెబుతున్నాను మామయ్యా! నేను తీయలేదు" అన్నాడు శంకర్.

"నీవు ఖర్చుపెట్టేసివున్నా ఫరవాలేదు. ఏమీ అనరులే" అన్నది కమలమ్మ, నయంగా శంకర్‌నోట నిజం చెప్పించాలన్నవుద్దేశంతో.

"నే చెబుతున్నదే నిజం అత్తయ్యా! నేను తియలేదు" అన్నాడు శంకర్.

అంతలో వుతికినచీర ఆరవేయడానికి సుధాకరరావుగారి చెల్లెలు, శంకర్ తల్లీ అయిన- మంగమ్మ ఆ వంకవచ్చి జరుగుతున్న వ్యవహారం అర్థంగాక "ఏమిటి వదినా?" అని అడిగింది.

"ఇప్పుడేగా మీ అన్నగారికి మా మీద పితూరీలు చెప్పారు, అప్పుడే మరచిపోయి అడుగుతున్నారేం?" అన్నది కమలమ్మ ముఖం త్రిప్పుతూ.

"ఏం అన్నయ్యా! ఏమిటి సంగతి? వదినేమిటి అలా మాట్లాడుతూంది" అని మంగమ్మ అమాయకంగా అడిగింది.

"మీ వదినె నోటికి గోదావరి వరదకు అడ్డులేదు చెల్లెమ్మా." అని, కమలమ్మవైపు తిరిగి "కమలా! యిందాక మా చెల్లెలు చెప్పినట్టు నీతో నాల్గుముక్కలు అన్నానే, అది నా కల్పన. నీవు మనవాళ్లు అని ఈ కుటుంబాన్ని విడదీసి చెప్పినందుకు నేనలా కల్పించి చెప్పాను. చెల్లెమ్మ అట్లాంటిది కాదు" అని వివరించి విశదంగా భార్యకు చెప్పాడాయన.

"కాదు కాదు. ఇక్కడ ఎవ్వరూ చెడ్డవాళ్లు కాదు. నేను నా బిడ్డలే" అన్నది కమలమ్మ.

"జరిగిందేమిటో చెప్పు వదినా!" అని అర్థంగాక మంగమ్మ అడిగింది.

ఏమీ లేదమ్మా ఎవరో మీ అన్నయ్యగారి పర్సులో రూపాయ తీసేశారు; అందుకు ఫలితంగా "నేను, నా బిడ్డలు దొంగలమై పోయాము" అన్నది కమలమ్మ.

కమలమ్మ నేర్పుగా మాట్లాడటం లోని అంతరార్థాన్ని మంగమ్మ గ్రహించింది. సుధాకరరావుకూడా తెలుసుకున్నాడు. మంగమ్మ మాటకుమాట అనేరకం కాకపోయినా యితర్లు చురుగ్గా మాట్లాడితే ఓర్చుకునేరకం కాదు.

మంగమ్మ కుమారుడివైపు కోపంగా చూసి "శంకర్! రూపాయక్కడపెట్టి నీ మూట ముల్లె గట్టుకుందువుగాని రా." అంది.

"ఏమిటి చెల్లాయి! ఎందుకంత తొందరపడతావు" అన్నాడు సుధాకరరావు. కానీ అందుకు మంగమ్మ బదులుపల్కలేదు. గోడకు తగిలించి వున్న పగడాలపూసలతీసి మెడలో వేసుకుంది.

గోపి దుఃఖిస్తూ వచ్చి శంకర్ ప్రక్కనిలిచాడు. శంకర్ "అమ్మా! నే తీసుకోలేదమ్మా!" అన్నాడు. మంగమ్మ గబగబా తన కొంగు ముడివిప్పి "ఇదిగోనమ్మా! నా కుమారుడు దొంగతనంగా తెచ్చి యిచ్చినరూపాయి. చచ్చేంతవరకు ఈ బుద్ధిపోదు వాడికి" అని కమలమ్మ ముందున్న బెంచీమీద వుంచి "ఏరా శంకర్! అట్లా నిలుచున్నావు? యిలారా" అని పెరటివైపు శంకర్ తో వెళ్ళిపోయింది.

తన యింటిలో తప్ప మంగమ్మకు యింకెక్కడా నీడలేదని సుధాకరరావుకు బాగా తెలుసు. మంగమ్మ కంట్లో ఒక నీటిచుక్క రాలితే సుధాకరరావు కళ్ళు చెఱువులయిపోతాయి.

"కమలా మీ వదినెకి నచ్చచెప్పి యిక్కడే వుండేటట్టు చూడు." అని సుధాకరరావు వీధి వైపు వెళ్ళిపోయాడు.

"చూశావా గోపీ! శంకరే డబ్బు తీసి వాళ్లమ్మ దగ్గిర యిచ్చాడట. ఈ విధంగా యెన్ని రోజులనుండి యిస్తున్నాడో? ఒకరోజు కాకపోయినా ఒకరోజు దొంగతనం బయటపడకపోదు. ఛీ, తిన్న యింటిలోనే దొంగతనం ఎలా చేస్తార్రా! దొంగతనం కన్నా తప్పుడు బ్రతుకుందా? ఛీ, ఎంతనీచం" అన్నది శంకరే ఆపని చేసివుంటాడనుకున్న కమలమ్మ.

'తల్లి దొంగతనం గురించి

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
రెండు భాగములు
ఒక్కొక్క భాగం
వెల రూ. 3-8-0
పోస్టుఖర్చు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల
మద్రాసు-1.

ఏం, తలనొప్పి
కొమటకు వెడుతున్నారా?

సారిడన్
నొప్పిని పోగొట్టును
ఒక బిళ్ల 2 అణాలు

నీచంగా చెబుతుంటే గోపి ఆతిట్లు తనకే తగిలాయని తెలుసుకుని చాలా ఖిన్నుడయిపోయాడు. తన వల్లే ఏపాపమూ ఎఱుగని మంగమ్మ శంకర్‌లమీద అపనింద పడిందని చాలా బాధపడ్డాడు. అక్కడనుండి మేడమీదకు వెళ్లిపోయాడు.

వేణును తీసుకుని కమలమ్మ వంటింటిలోకి వెళ్లిపోయింది.

మేడమీదకుపోయి ఏం చేయటానికి తోచక తాను చేసినతప్పుకు ఏడుస్తూ కూర్చున్నాడు గోపి. కొంతసేపటికి శంకర్ వచ్చాడు. శంకర్‌ను చూస్తూనే గట్టిగా ఏడుస్తూ "క్షమించు శంకర్! నేను చాలా పెద్దతప్పుచేశాను"అన్నాడు.

"నేనూ, మా అమ్మ వూరికి పోతున్నాం. నీకు చెప్పిపోదామని వచ్చాను" అన్నాడు.

"వద్దు శంకర్. నావల్ల నిన్నూ, అత్తయ్యను అమ్మ ఏమేమో అన్నది. మిమ్మల్ని అమ్మ ఏదేదో అంటుంటే నన్ను ముక్కలుగా ఎవరో తరిగేసినట్టయింది. నేనొక్కణ్ణి దొంగతనంచేసి పెద్దవాళ్ల మధ్య విరోధాలు కలిగించాను. నీవే దొంగతనం చేశావని అమ్మ నమ్మి దొంగతనం నీచమయిందని అసహ్యించుకుంటుంటే నేను బురద గుంటలో పడి అల్లాడినట్టు వుంది శంకర్! ఇక ఎప్పుడూ నేనిట్లాంటి వెధవపని చెయ్యను" అని దీనంగా ఏడుస్తూ అన్నాడు.

"పట్టుదలలో, పంతంలో మా నాన్నకు ఏమాత్రం తీసిపోదు మా అమ్మ. మాట అన్నదంటే అయ్యేంతవరకూ ఆగదు. వూరికి పోయివస్తా" అన్నాడు శంకర్.

"నీవు, అత్తయ్య నావల్లయింటి నుండి వెళ్లిపోతున్నారా? నేనేం చెయ్యగలను శంకర్" అన్నాడు గోపి దిక్కుతోచక.

"ఒకసారి గాంధీగారు ఏం చేశారో తెలుసా గోపీ! గాంధీగారు కూడా దొంగలించారు. నీలాగే తాను చేసింది తప్పని తెలుసుకుని బాధపడ్డారు. వెంటనే తాను చేసిన నేరాన్ని తండ్రికి తెలియజేసి క్షమాపణ వేడుకున్నాడు. అంత చేస్తేగాని ఆయన మనసు కుదట పడలేదు." అని అన్నాడు శంకర్.

శంకర్ తనమాటలు ముగిస్తూనే గోపి గబగబా మెట్లు దిగాడు. గోపి దిగుతూ దిగుతూ కాలుజారి దొర్లుకున్నాడు. దెబ్బకూడా తగిలింది.

"ఏమిటి! ఏమిటి!!"అని అందరూ మెట్లక్రిందపడివున్న గోపి చెంతకు వచ్చారు.

సుధాకరరావు గోపిని వొడిలోకి తీసుకున్నాడు. మంగమ్మ గబగబా తన చీరకొంగు చించి గోపి తలకు కట్టింది. కమలమ్మ కన్నీళ్లు పెట్టుకుని నిలచింది.

"పెట్టెనుండి రూపాయి ... నేనే ...దొంగలించాను...నాన్నా" అని బాధగా అన్నాడు గోపి.

అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

అప్పుడు అందరూ ఒకరిని ఒకరు అర్థం చేసుకున్నారు.

శంకర్‌తో గోపి ఇలా అన్నాడు: "శంకర్! నేను రూపాయి తీసుకుంటున్నప్పుడు కొన్ని షరతులు పెట్టావు. అవి పిచ్చిషరతు లనుకున్నా. కాని వాటివిలువ నాకిప్పుడు తెలిసింది. తప్పు ఒప్పుకుని పశ్చాత్తాపపడిన తరువాత నాకు పండుగ చేసుకున్నట్టుంది" అన్నాడు.

"నిజం చెప్పడంలో, పశ్చాత్తాప పడడంలో మహత్వ" మదే! అన్నాడు శంకర్. ★

సిద్ధముగా ఉన్నది

టామ్‌సాయర్ ప్రపంచయాత్ర

అనువాదం :

నండూరి రామమోహనరావు

వెల రు 2-0-0

తపాలాఖర్చు ప్రత్యేకము

ఆంధ్రగ్రంథమాల - మద్రాసు 1.

శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ. 1-0-0

ఆంధ్రగ్రంథమాల,

మదరాసు-1